సూర్య
www.SURYAA.com

# చిన్నారులకు ఈగ చిత్ర ప్రదర్శన

సిటీబ్యూరో, మేజర్‌న్యూస్: వసతి హౌసింగ్ బోర్డు ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఇటీవల విడుదలైన ఈగ చిత్రాన్ని ప్రత్యేక ప్రదర్శనను ప్రసాద్ ఐమాక్స్ థియేటర్‌లో ఏర్పాటుచేశారు. ఈ ప్రదర్శనలో 350 మంది చిన్నారులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ చిత్రాన్ని తిలకించిన వారిలో అంకురం సొసైటీ, సికింద్రాబాద్ డాన్‌బాస్కో నవజీవన్‌సొసైటీ, అక్సీలియం నవజీవన్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, సాధన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్లీ చాలెంజ్‌డు, కమలమ్మ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వంటి స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్ర మంత్రి సునీలా లక్ష్మారెడ్డి, వసతి సంస్థ సిఇఓ పివి రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

